APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 28-01-2025 | సంపుటి : 15 | సంచిక : 194 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



**టీబీజీకేఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

2లో



**క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్**

2లో


# రైతు కూలీలపై సర్కారు వివక్ష!

## ఆత్మీయ భరోసాపై సవాల్.. హైకోర్టులో పిల్

- కూలీలు ఎక్కడున్నా కూలీలే అని వాదనలు
- పట్టణ ప్రాంత రైతు కూలీలకూ పథకం వర్తించాలని విజ్ఞప్తి
- ప్రభుత్వ స్కీంపై ఓ వ్యక్తి పిల్
- కౌంటర్ వేయాలని ఆదేశాలు
- సర్కారుకు 4 రోజుల గడువు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించింది. గత ప్రభుత్వాలకు భిన్నంగా భూమి లేని వ్యవసాయ కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఈ పథకాన్ని ప్రారంభించిన మరుసటి రోజే ఆదిలోనే హంసపాదు చందంగా తెలంగాణ ప్రభుత్వానికి షాక్ ఇస్తూ ఈ పథకం పైన హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై హైకోర్టులో పిల్!**
నారాయణపేటకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పైన హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం



దాఖలు చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కేవలం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీలకు మాత్రమే వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని,పట్టణాలు,

మిగతా 2వ పేజీలో...

## రూ.569 కోట్లు జమ!

- రైతుల అకౌంట్లలో చేరిన భరోసా డబ్బు
- జిల్లాల వారిగా విడుదలైన నిధులు

మొత్తంగా 32 జిల్లాలలోని 563 మండలాలకు చెందిన 567 గ్రామాలలోని 4,41,911 మంది రైతులకు సంబంధించి 9,48,333 ఎకరాల భూమికి, వారి ఖాతాలలో మొత్తం రూ. 569 కోట్లు జమ అయ్యాయి. ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా పంట పెట్టుబడి సాయాన్ని



మిగతా 2లో...

# రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నాం

- రాహుల్ వెన్నంటి నడుస్తున్నాం
- ఇండోర్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి

**ఇండోర్ - నీలగిరివార్త :**
రాజ్యాంగ పరిరక్షణకు తామంతా రాహుల్ గాంధీ వెన్నంటి పోరాడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఒక యుద్ధమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇండోర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఈ పరిణామాన్ని గ్రహించే పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్థాన్‌ను దోచుకునేందుకు యత్నించినట్టు మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పేరుతో కొనసాగుతున్న బ్రిటీష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ పోరాడుతున్నారని చెప్పారు. ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి



హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ 400 సీట్లు అడిగిందని, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ప్రజలు వాళ్ల కుట్రలను గ్రహించే 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ బీజేపీ విధానమని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ నాటి నుంచి బీజేపీ నేతలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. 2025 వాళ్లకు కీలకంగా మారిందని అన్నారు. బీజేపీ కుట్రలను

మిగతా 2వ పేజీలో...



## ఏం చేసినా కేసీఆరే బెటర్!

- కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు
- జనం అనుకుంటున్నారని రాజగోపాల్‌రెడ్డి జోస్యం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూపకల్పనపై అసహనం
- రైతుబంధు ఒకసారి ఎగ్గొట్టామని బాంబ్

2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ మంజూరు
- 10 నెలలు జైలులో గడిపిన తిరుపతన్న

2లో



## పర్యాటక కేంద్రంగా సింగూర్ ప్రాజెక్ట్

- అభివృద్ధి చేస్తామన్న మంత్రి దామోదర
- ప్రాజెక్టును సందర్శించిన రాజనరసింహ
- మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశం
- ఐలాండ్‌లో వాచ్‌టవర్ ఏర్పాటుకు సూచనలు


2లో

## ప్రజలే ఫస్ట్ నినాదంతో ముందుకు వెళ్లాలి

**అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**అమరావతి- నీలగిరివార్త :**
'ప్రజలే ఫస్ట్' అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 7 శాఖల్లో పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై సేకరించిన సర్వే ఫలితాలపై అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని

మిగతా 2వ పేజీలో...



## మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

- కానీ కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం
- కేంద్రం ఇచ్చే పథకాలకు ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు
- ప్రజలను మాయచేస్తున్న రేవంత్‌రెడ్డి : బండిసంజయ్

**హైదరాబాద్ - నీలగిరివార్త :**
మీ పథకాలకు ఏమైనా పేర్లు పెట్టుకోండి.. కానీ కేంద్ర పథకాలకు పేర్లు మార్చితే ఊరుకోమని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన

మిగతా 2వ పేజీలో...



# ఎన్నికలు ఎండాకాలమే!

- సర్పంచ్ ఎన్నికలపై సర్కారు ఆలోచన
- పథకాలు పూర్తిస్థాయిలో అమలు లక్ష్యం
- గ్రామసభల్లో రసాభాసపై అంతర్మథనం
- వచ్చే నెలలో రానున్న బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక
- ఓ వైపు వరుస పరీక్షలు.. మరో వైపు ఎండాకాలం
- క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న స్పెషల్ ఆఫీసర్ల పాలన

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. ప్రస్తుత రాష్ట్రరాజకీయ వాతావరణం పథకాల అమలు గడువు, ఇంటర్, పదో తరగతి వార్షిక, ప్రవేశ పరీక్షలు, వేసవికాలం దృష్ట్యా మరో నాలుగైదు నెలల తర్వాతనే ఎన్నికలు జరిగేట్టుగా కనిపిస్తున్నది.

**ప్రభుత్వ పథకాలే లక్ష్యం**
అమలు చేస్తున్న 4 పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి మార్చి 31 వరకు గడువుగా నిర్ధేశించింది.దీనిని కారణంగా చూపుతూ ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు



జరగవని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పథకాలు అన్ని గ్రామాల్లో అమలు అవకుండా ఎన్నికలకు వెళ్తే ఫలితాలు మరో రకంగా ఉంటాయని అధికారపార్టీ నేతలు, ఎమ్మెల్యేలు ఇప్పటికే కీలక నేతలకుసమాచారం అందించినట్టుగా తెలిసింది.

**గ్రామసభల్లో రసాభాసపై ఆరా**
పారదర్శకత కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలు రసాభాసాగా మారడం తో గ్రామాల్లో వాతావరణం కొంత మారింది. పథకాలకు అర్హులుగా ఎంపికైన వారు సైలెంట్‌గా ఎంపిక కాని వారు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామసభ ప్రారంభమైన కొద్దిసేపటికే అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. ఎంత సర్ధిచెప్పినా అక్కడి ప్రజలు వినేట్లుగా లేరని నిర్ధారణకు వచ్చి అక్కడి నుంచి వెనక్కి వచ్చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పట్లో ఎన్నికలు నిర్వహిస్తే ఫలితాలపై ప్రభావం పడుతుందని అధికార పార్టీ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికార పార్టీ, ప్రభుత్వం ఫ్లాష్ సర్వేలు నిర్వహిస్తున్నట్టుగా సమాచారం.

**గ్రామసభల్లో ఘర్షణల పర్వం**
ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన నాలుగు పథకాల్లో రేషన్ కార్డుల విషయంలోనే ప్రజల నుంచి కాస్త వ్యతిరేకత ఎదురవుతున్నది. గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు చాలా మంది కొత్త కార్డుల కోసం దాదాపు 3 సార్లు దరఖాస్తు చేసుకున్నారు. కానీ, వారికి రేషన్?కార్డు రాలేదు. జాబితాలోనూ చాలా మంది పేర్లు మిస్ అయ్యాయి. దీంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ జాబితాను ప్రామాణికంగా తీసుకున్నారని గ్రామసభల్లో అధికారులను ప్రశ్నించారు. కొన్ని చోట్ల ఆందోళనలు సైతం జరిగాయి. ఈ నేపథ్యంలో అన్నింటిని పరిగణలోకి తీసుకున్న

మిగతా 2వ పేజీలో...

# 45 రోజుల్లో తేల్చండి!

- ఆర్టీసీ యాజమాన్యం ముందు 21 డిమాండ్లు
- పరిష్కరించకుంటే సమ్మె చేపడతామని హెచ్చరిక
- స్ట్రైక్ నోటీసు అందించిన ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు, ప్రజల్లో ఉత్కంఠ

**హైదరాబాద్, నీలగిరివార్త :**
ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి పోరాటానికి దిగబోతున్నారు. సమ్మె బాట పట్టాలని ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్టీసీ యాజమాన్యం ఎదుట 21 డిమాండ్లను ఉంచింది. వాటిని పరిష్కరించాలని 45 రోజులు గడువు కూడా పెట్టింది. గడువులోగా సమస్యల పరిష్కారంపై తేల్చకపోతే సమ్మెబాట పడతామని హెచ్చరించింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆర్టీసీ యాజమాన్యానికి



నోటీసు అందించింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరింది. 2021 నుంచి వేతన సవరణ, దాంతోపాటు ట్రేడ్ యూనియన్లపై ఆంక్షల ఎత్తివేత, ఆర్టీసీ ఉద్యోగుల విలీనం తదితర 21 డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 14 నెలలు కావస్తున్నా.. తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయింది. ఎలక్ట్రికల్ బస్సులు

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం
28- 01- 2025




## టీబీజీకేఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నీలగిరివార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మందమర్రి ఏరియాలోని టీ.బీ.జీ.కే.ఎస్ కార్యాలయం కేంద్రంగా సోమవారం టీ.బీ.జీ.కే.ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కార్మిక సంఘం నాయకులు, మాతృ పార్టీ బారాస నాయకులు కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ హాజరై జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ గడిచిన రెండు దశాబ్దాల కాలంలో తమ సంఘం అనేక కార్మికుల సమస్యలను పరిష్కరించిందని అలాగే అనేక హక్కులను సాధించి పెట్టిందని గుర్తుచేశారు. కార్యాలయాలలో ప్రతినిధులుగా స్థానం కోల్పోయిన కార్మికుల మదిలో తమస్థానం పదిలంగా ఉందని సింగరేణి రక్షణ కోసం ముందు వరుసలో ఉండి పోరాటం చేసేది తామే అంటూ స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో సిహెచ్ వెంకటరమణ, రవి యాదవ్, శివ, కారకురి తిరుపతి, కొట్టే రమేష్, రాంచెందర్, దామోదర్, కనకయ్య, అందే శ్రీకాంత్, కొంగల తిరుపతి రెడ్డి, బర్ల సదానందం, అబ్బాస్, మద్ది శంకర్, పల్లె నర్సింహులు, సూరిబాబు, బొరిగం వెంకటేష్, తోట సురేందర్, రామసాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ దండే విఠల్..

**నీలగిరివార్త స్టేట్‌బ్యూరో :** నీలగిరి వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. సిర్పూర్ కాగజ్ నగర్ లోని ఎమ్మెల్సీ దండే విఠల్ గృహంలో సోమవారం నీలగిరి వార్త పత్రికా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేదలు బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, శ్రామికులు, ఆదివాసీలు, అట్టడుగున పేదరికంలో మగ్గుతున్న నిరుపేదల ప్రతీక నీలగిరి వార్త అని అన్నారు. మిత్రుడు జర్నలిస్ట్ అనిల్ భగత్ కర్తవ్య నిర్వహణలో కాంప్రమైజ్ కాకుండా బాధితులు బాధలను అధికారులు, నాయకుల దృష్టికి బాధ్యతగా తీసుకవెళ్లేందుకు శ్రమిస్తున్న తీరు గౌరవంగా ఉందని అన్నారు. మునుముందు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. నిరుపేద పాత్రికేయుడు అనిల్ భగత్ చిన్న వయస్సులో గొప్ప అనుభవాన్ని సొంతం చేసుకున్నారని నాయకులు, అధికారులు ప్రజల మద్దతు ఉందని ఎల్లప్పుడూ అనిల్ భగత్ కు ఎమ్మెల్సీ విఠల్ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఎమ్మెల్సీ విఠల్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎలక్ట్రీషన్ దినోత్సవం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా మందమర్రి ప్రయివేట్ ఎలక్ట్రీషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఎలక్ట్రీషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన మార్కెట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి నివాళ్లు అర్పించి సొసైటీ ఎలక్ట్రీషన్లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ ఆల్వా ఎడిసన్ విశేష కృషి అని అన్నారు. థామస్ ఆల్వా ఎడిషన్ బల్బుని కనిపెట్టిన జనవరి 27న ఎలక్ట్రీషన్ దినోత్సవంగా పరిగణిస్తూ ఎలక్ట్రీషన్లు అంతా పండగలాగా జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. ఎలక్ట్రీషన్స్ ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎలక్ట్రీషన్లు, ప్లంబర్లు, హార్డ్వేర్ దుకాణదారులు పాల్గొన్నారు.



## జాగ్రత్త, రక్షణతో మాత్రమే మేలు : ఏసీపీ రవికుమార్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా మందమర్రి కేంద్రంలో పట్టణ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిద్దాం సురక్షితంగా గమ్యానికి చేరుదాం అంటూ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో చోటుచేసుకుంటున్న ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాటసారులు, వాహనదారులు ప్రమాదానికి గురైన, మృతి చెందిన యావత్ కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని సంపూర్ణ అవగాహన కాలిపించారు. అనంతరం బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ తను ఎస్సై హెూదాలో నిర్మల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో తనకు జరిగిన రోడ్డు ప్రమాదం పై స్వీయ అనుభవం గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఉపయోగించడం వల్ల తొంభై తొమ్మిది శాతం ప్రమాదం నుంచి బ్రతుకుతున్నారని అన్నారు. గమ్యస్థానాలకు చేరే క్రమంలో వేగంగా కాకుండా నిదానంగా వెళ్లడం ద్వారా మనతోపాటు ఎదుట వారికి ప్రమాదం జరగకుండా బాధ్యతగా నిలిచిన వారం అవుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పాఠశాలల వాహనాల డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.




# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ మంజూరు

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో అత్యంత సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇన్నాళ్లు అరెస్టులు, దర్యాప్తులు, విచారణల తర్వాత– ఈ కేసులో ఫస్ట్ బెయిల్ వచ్చింది. మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ లభించింది. షరతులతో కూడిన బెయిల్ ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. ట్యాపింగ్ కేసులో 10 నెలలుగా జైల్లో గడిపారు మాజీ పోలీస్ అధికారి తిరుపతన్న బెయిల్ అనంతరం విడుదల కానున్నారు. రాజకీయ నేతల ఆదేశాల మేరకు అందరి ఫోన్లను ట్యాప్ చేశారని, హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఇందులో ఉన్నాయని మాజీ ఏఎస్పీ తిరుపతన్నపై ఆరోపణలు ఉన్నాయి. ఆధారాలు చెరిపేయడంలోనూ ఆయనదే కీలక పాత్ర అనే అభియోగాలు కూడా ఉన్నాయి. 2023 డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు రాగానే ఆధారాలు ధ్వంసం చేసిట్టుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ



కేసులో అరెస్టైన తిరుపతన్న పది నెలలుగా జైలులో ఉండగా.. తాజాగా ఆయనకు బెయిల్ ఇచ్చింది సుప్రీం కోర్ట్. వాస్తవానికి ఫోన్ ట్యాపింగ్ కేస్ లో అరెస్ట్ అయ్యిన వారిలో మొదటి వ్యక్తి తిరుపతన్న.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నలుగురిని గత ఏడాదిలో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.. అడిషనల్ ఎస్పీ ప్రణీత్ రావ్, అడిషనల్ ఎస్పీ భుజంగ రావ్, అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావ్ లను పోలీసులు అరెస్ట్ చేసారు. దాదాపు 10 నెలలకు పైగా జైల్ లోనే ఉన్నారు. బయటికి వచ్చేందుకు అనేక సార్లు బెయిల్ పిటిషన్ లు దాఖలు చేసినప్పటికీ రిజెక్ట్ అవుతూ వచ్చాయి. హై కోర్టులో పలుమార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ ఇక్కడ ఊరట లభించలేదు. తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించగా అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తిరుపతన్నను గత ఏడాది 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో అదే సమయంలో మరో అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఉన్న సైతం పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ అనేకసార్లు లోయర్ కోర్టుతో పాటు హైకోర్టులోను బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటివరకు ఎవరికీ పూర్తిస్థాయిలో బెయిల్ మంజూరు కాలేదు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. రాజకీయ ప్రత్యర్థులు, హైకోర్టు జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసినట్టు పోలీసులు ఆరోపణలు మోపారు.. వీటికి సంబంధించి కోర్టులో ఇంకా కేసులు నడుస్తూనే ఉన్నాయి. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ పొందిన మొదటి వ్యక్తి తిరుపతన్న.. సుప్రీం కోర్టు ఆదేశాలతో జైలు నుంచి విడుదల కానున్నారు.


# రైతు కూలీలపై సర్కారు వివక్ష!

మొదటిపేజీ తరువాయి..

పురపాలికల్లో ఉన్న రైతు కూలీలకు ఇవ్వడం లేదని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. వారు కూడా రైతు కూలీలేనని, వారిని ప్రభుత్వం ఎలా విస్మరిస్తుందని ప్రశ్నించారు.

**సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా ప్రభుత్వ నిర్ణయం**

దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 129 పుర,పాలికల్లో ఉన్న దాదాపు 8 లక్షల మందికి పైగా రైతు కూలీలు నష్టపోతున్నారని వారు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామాలలో ఉన్న వారికే పథకాన్ని వర్తింప చేయడం సరైనది కాదని ఆయన తన పిటీషన్ లో పేర్కొన్నారు. అంతే కాదు కేవలం గ్రామాల్లోని వారికే ఈ పథకాన్ని వర్తింపజేయడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటీషనర్ న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు.



**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశం**

ఈ పిటీషన్ పై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ ధర్మాసనం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుపై నాలుగు వారాల లోగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఆదేశాలు ఇచ్చిన హైకోర్టు దీనిపైన కౌంటర్ దాఖలు చేయవలసిందిగా కోరింది.

**ప్రభుత్వం కోర్టులో ఏం చెప్తుంది?**

మరి ప్రభుత్వం కోర్టులో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పైన ఏ విధమైన వివరణ ఇస్తుంది. పురపాలికలలో కూడా ఈ పథకం అమలు జరిగే అవకాశం ఉందా? ఒకవేళ కాకుంటే కోర్టు ఈ పిటీషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది వంటి అనేక అంశాలపై ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా ఈ పిల్ పై ఏం జరుగుతుందో? హైకోర్టు విచారణ ద్వారా తేలనుంది.

# ఎన్నికలు ఎండాకాలమే!

మొదటిపేజీ తరువాయి..

అధికార పార్టీ ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం సరికాదని ప్రాథమికంగా ఒక అవగాహనకు, అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.

**వచ్చే నెలలోనే బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక**

వచ్చేనెలలో బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక వస్తుంది. దానిపై చర్చించి కేబినెట్ ఆమోదం తెలపనుంది. దీనిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. బడ్జెట్ సమావేశాల్లోనే రిజర్వేషన్ల పెంపును ఆమోదిస్తే రాజకీయంగా మైలేజ్ వస్తుందనే అంచనాలో సర్కారు ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ రిజర్వేషన్లు 50 శాతం కన్నా మించితే కోర్టు మెట్లు ఎక్కేందుకు చాలా మంది సిద్ధమవుతున్నారు. ఒకసారి కోర్టుకు వెళ్తే కేసు క్లియర్ కావడానికి ఎన్నిరోజులు పడుతుందో చెప్పలేమని, అప్పటివరకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. 50 శాతం కన్నా ఎక్కువగా రిజర్వేషన్లు అనేది రాజ్యాంగ విరుద్ధమని, ప్రభుత్వంలోని పెద్దలు, ప్రతిపక్షంలోని కీలక నేతలు, ఇతర పార్టీల నేతలందరికీ ఈ విషయం తెలిసినా బీసీ ఓట్ల కోసం తపన పడుతున్నారని, వారి రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నట్టుగా షో చేస్తున్నారని బీసీ వర్గాల్లోని కొందరు ఆరోపిస్తున్నారు.

**ఓ వైపు వరుస పరీక్షలు.మరో వైపు ఎండాకాలం**

మార్చి నెలలో ఇంటర్, ఆ తర్వాత పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యం ఆ తర్వాత ప్రవేశపరీక్షలు నిర్వహించాల్సి ఉన్నది. అప్పటికే ఎండా కాలం ప్రారంభం అవుతుంది. వేసవిలో సహజంగానే వచ్చే విద్యుత్? అంతరాయం,తాగునీటి కొరత లాంటి సమస్యలను ప్రతిపక్షాలు పెద్దవిగా చేసి ప్రజలను మరింత రెచ్చగొడుతాయని, దీంతో సమస్య తీవ్రతరం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అందుకే వేసవి ముగిసిన తర్వాత ఎన్నికలు జరగవచ్చని భావిస్తున్నారు.

**కొనసాగుతున్న స్పెషల్ ఆఫీసర్ల పాలన**

రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంత పాలకవర్గాల గడువు ముగిశాయి. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి దాదాపు ఏడాది పూర్తవగా ఎంపీపీ, జడ్పీచైర్మన్ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావొస్తున్నది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పాలకవర్గాల గడువు ఆదివారంతో ముగిసింది. వీటన్నింటికి వరుసగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నది. ఒక ఎన్నిక ప్రారంభమైతే వరుసగా ఎలక్షన్స్ జరిగే అవకాశం ఉంది.

# మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

మొదటిపేజీ తరువాయి..

అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు. "మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు.

పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని హితవుపలికారు. గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డులిస్తామని ప్రశ్నించారు. ఎంత మంది బీజేపీ కార్యకర్తలను మట్టు పెట్టారో తెలియదా అని అన్నారు. వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తే... నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో... ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఏం చేసినా కేసీఆరే బెటర్!

- కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు
- జనం అనుకుంటున్నారని రాజగోపాల్‌రెడ్డి జోస్యం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూపకల్పనపై అసహనం
- రైతుబంధు ఒకసారి ఎగ్గొట్టామని బాంబ్ పేల్చిన ఎమ్మెల్యే

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూపకల్పన తీరు సరిగా లేదంటూ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. కేసీఆర్ పాలన బాగుందని జనాలు అంటున్నట్లు తెలిపారు. 365 రోజుల్లో 20 రోజులు ఉపాధి హామీ చేసిన వారికి ఆత్మీయ భరోసా ఇస్తారట.ఏ లెక్కన ఇస్తున్నారో? నాకు



అర్థమైతలేదని ఆగ్రహించారు. తాజాగా మునుగోడు నియోజక వర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పథకాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రామాల్లో ప్రజలు ప్రభుత్వాన్ని తిడుతున్నారు. కేసీఆర్‌ను మెచ్చుకుంటున్నారని తెలిపారు. రైతు బంధు మధ్యలో ఒకసారి ఎగ్గొట్టినమంటూ బాంబ్ పేల్చారు. రైతు భరోసాలో ఇచ్చిన హామీ మేరకు కాకుండా, కొంత నగదును తగ్గించామని తప్పు ఒప్పుకున్నారు. అందుకే గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని తిడుతున్నారు. ఎన్ని అప్పులు చేసి ఐనా పథకాలు అమలు చేస్తామని ప్రకటించారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ముఖ్యంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూపకల్పన తీరు సరిగా లేదంటూ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.



## క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండల కేంద్రంలో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను సోమవారం ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విఠల్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని స్నేహ భావంతో క్రీడలు ఆడాలని సూచించారు. క్రీడలు ఆడటం వల్ల శారీరక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా, మానసికంగా దృడంగా ఉంటారని అన్నారు. ప్రతిఒక్కరు తమ రోజువారీ జీవనంలో ఉదయం లేదా సాయంత్రం కొంత సమయం మైదానంలో గడపాలని వ్యాయామం చేయడం, నడక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, చింతలమానేపల్లి మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, టిపిసిసి సభ్యులు అర్షాద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవార్ధన్, నహిర్ అలీ, మహేష్, క్రీడకారులు కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నాం

మొదటిపేజీ తరువాయి..

తిప్పికొట్టేందుకే తాము జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనూ రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయమని చెప్పారని, దానికి కట్టుబడే కాంగ్రెస్ పార్టీ పోరాటాలు సాగిస్తోందని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాటగా మారాయని అన్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు ఉన్నారు.

## రూ.569 కోట్లు జమ!

మొదటిపేజీ తరువాయి..

పెంచి రైతు భరోసా పథకాన్ని కూడా సీఎం రేవంత్ చేతుల మీదుగా జనవరి 26న రైతు భరోసాపథకం ప్రారంభం అయినవిషయం తెలిసిందే! ఈ నేపథ్యంలో సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ. 6000 చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తామ న్నారు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రైతు భరోసా నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడత విడుదల చేయడం జరిగిందన్నారు. విడుదల చేసిన నిధులు ఇవాళ జనవరి 27న రైతుల అకౌంట్లలో జమ చేయబడ్డాయని తెలిపారు.

## ప్రజలే ఫస్ట్ నినాదంతో ముందుకు వెళ్లాలి

మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలులో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఐవీఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో లబ్దిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు. పింఛన్ల పంపిణీ, దీపం పథకం అమలు, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఇసుక సరఫరా వంటి పథకాలు, పాలసీలపై వివిధ రూపాల్లో సమాచారం సేకరించారు. గ్రామస్థాయి వరకు సిబ్బంది, ఉద్యోగులు, అధికారులపై వచ్చిన ఫీడ్ బ్యాక్ పైనా అధికారుల నివేదిక తీసుకున్నారు.

## 45 రోజుల్లో తేల్చండి!

మొదటిపేజీ తరువాయి..

తీసుకువచ్చి ఆర్టీసీని పూర్తిగా ప్రైవేటుపరం చేయాలని ఆలోచనను విరమించుకోవాలని ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేస్తోంది. ఒక్కొక్క ఎలక్ట్రికల్ బస్ రావడంవల్ల దాదాపు ఐదుగురు చొప్పున ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేసింది. తమకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని, అలాగే ఆర్టీసీని పూర్తిగా పరిరక్షించాలని డిమాండ్లలో చేర్చింది. ప్రధానంగా ఆర్టీసీలో కార్మికుల హక్కులు హరిస్తున్నారని జేఏసీ ఆరోపించింది. ఈ తరుణంలో.. హక్కుల సాధనకై, రావాల్సిన ఆర్థిక, ఇతర అంశాల కోసం సమ్మె నోటీసు ఇస్తున్నట్లు పేర్కొంది. ఆర్టీసీ కార్మికుల సత్తా ఏంటో మళ్లీ చూపిద్దామని పిలుపునిచ్చింది. సర్వీసుల్లో ఉన్నవారి సమస్యలే కాదు.. రిటైర్డ్ అయిన వారి సమస్యలు పరిష్కరించాలని జేఏసీ కోరుతోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు మంగళవారం 28-1-2025





## రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చి వేసిన యువగళం పాదయాత్ర

### నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్.కె.కరీం

బాపట్ల నీలగిరి వార్త జనవరి 27 :
రాష్ట్ర మంత్రి, టీడీపీ యువనాయకులు నారా లోకేష్ చేపట్టిన " యువగళం " పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చిత్ర పటాన్ని మార్చి వేసిందని నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్.కె.కరీం అన్నారు.గత ప్రభుత్వం అయిదేళ్ల అరాచక పాలనపై సమరశంఖం పూరించి రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రక " యువగళం " పాదయాత్ర ప్రారంభమై సోమవారం నాటికి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఎస్.కె.కరీం ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో అయిదు కోట్ల మంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ చిత్తూరు జిల్లా కుప్పం శ్రీ వరదరాజుస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27 వ తేదిన పాదయాత్రగా ప్రజల్లోకి వెల్లిన నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్ర పటాన్నే మార్చి వేశారన్నారు.రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లోని 97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు,పట్టణాలు,2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర యువగళం పాదయాత్ర సాగిందన్నారు.ప్రజల కష్టాలు వింటూ,కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజా చైతన్యంలో సంపూర్ణ విజయం సాధించిందని పేర్కొన్నారు.గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్ళతో పెకిలించి, ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం పాదయాత్ర కీలక పాత్ర పోషించిందన్నారు.

## కొండుభోట్లవారిపాలెంలో పశువుల ఆరోగ్య శిబిరం



బాపట్ల నీలగిరి వార్త జనవరి 27 :
బాపట్ల మండలం కొండుభోట్లవారిపాలెం గ్రామంలో ఉన్న పశు వైద్యశాలలో సోమవారం పశువుల ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ కృష్ణ కుమారి మాట్లాడుతూ ఈ పశువుల ఆరోగ్య శిబిరం ఈ నెల 21 వ తేది నుంచి 31 వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిబిరంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ చేతుల మీదుగా పాడి రైతులకు పశువులకు సంబందించిన మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో డాక్టర్ సాహిత్య,తెలుగు యువత అధ్యక్షులు ఉమ్మారెడ్డి వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనాల సరోజినీ



మార్కాపురం, జనవరి 27,నిలగిరివార్త :
పట్టణం లోని హరిజనవాడ కాలనిలో సోమవారం సంవిదాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు శాసనాల సరోజినీ ఆధ్వర్యంలో బస్తీ వాసులతో కలిసి పార్టీశ్రేణులు సహపంక్తి అల్పాహారాన్ని స్వికరించారు. ఈ సందర్భంగా వారితో కలిసి ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనాల సరోజినీ మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించిందని. నరేంద్ర మోడీ పాలనలో రాజ్యాంగాన్ని గౌరవిస్తూ భారత సంవిధాన్ దివాస్ గా ఘనంగా జరుపుతున్నామని. అంబేద్కర్ గొప్ప జాతీయ వారి అని, ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన అనే అంశాలను కాంగ్రెస్ పార్టీ తూట్లు పొడిచి అంబేద్కర్ అవమానించింది అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిజమైన దళితులకు న్యాయం జరగాలని ఆయన ఆశించారని ఆయన ఆశయాలను నరేంద్ర మోడీ దేశంలో కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనవసర విమర్శలను ఎక్కుపెట్టి దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించే తీరు ఆ పార్టీ విధానానికి సూచికాని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, మొర్రిబోయిన చిన్నయ్య, పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## తర్లుపాడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ లక్ష్మి నారాయణ




మార్కాపురం, జనవరి 27,నీలగిరివార్త :
సోమవారం ప్రకాశం జిల్లా తర్లుపాడు పోలీసు స్టేషన్‌ను దర్శి డీఎస్పీ బి. లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్సైని ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా, పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో పొదిలి సీఐ టి వెంకటేశ్వర్లు,ఎస్సై బ్రహ్మనాయుడు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం గురించి వివరించిన రజని



బాపట్ల నీలగిరి వార్త జనవరి 27 :
బాపట్ల పట్టణంలో ఉన్న పెద్ద శివాలయంలో సోమవారం బంద్రేడ్డి రజని హిందూ ధర్మం గురించి భక్తులకు వివరించారు.భక్తులు రజని ఆధ్వర్యంలో గో చాలీసా, లింగస్తకం పాటలు పాడారు.

## జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్‌లో సమస్యలు తీరేనా....?

నీలగిరివార్త హైదరాబాద్




డిటిసిపి కి కొత్తగా వస్తున్న టెక్నికల్ సిబ్బందిలో జోన్ 6 కు సుమారు 25 మంది ని కేటాయించనున్నారు. జోన్ 6 లోని నల్గొండ తదితర ప్రాతాలలో 13 మందికి పోస్టింగ్ లు పోను మిగిలిన పదిపన్నెండు మంది జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ కు రానున్నారు . అయితే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం లో సిబ్బంది కొరత తీవ్రంగా వుంది. ఇప్పటికే పలు సర్కిల్ లలో టౌన్ ప్లానింగ్ విభాగాలలో పూర్తి స్థాయి అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లు, సెక్షన్ ఆఫీసర్‌లు లేక ఇన్ చార్జి లతో నెట్టుకొస్తున్నారు. శేరిలంగంపల్లి సర్కిల్ ఎసిపి విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ పటాన్ చెరువు సర్కిల్ కు ఇన్ చార్జి గా వ్యవహరిస్తున్నారు. ఇక ఖైరతాబాద్ సర్కిల్ ఎసిపి సైదుద్దీన్ గోషామహల్ ఇన్ చార్జిగా,కూకట్ పల్లి సర్కిల్ ఎసిపి రమేశ్ గాజులరామారం సర్కిల్ ఇన్ చార్జిగా కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎసిపి సురేందర్ రెడ్డి కూకట్ పల్లి జోనల్ ఇన్ చార్జి ఎసిపిగా మల్కాజ్ గిరి సర్కిల్ ఎసిపి కృష్ణమోహన్ మెహిదిపట్నం సర్కిల్ ఇన్ చార్జిగా ఇక సెక్షన్ ఆఫీసర్‌ల విషయానికి వస్తే ఒక్కో సర్కిల్‌లో నిబంధనల ప్రకారం ఇద్దరు నుండి ముగ్గురు అవసరం వున్నా ఒక్కో సెక్షన్ ఆఫీసర్ తోనే నెట్టుకు రావాల్సిన పరిస్థితి. పలక్ నుమా సర్కిల్ సెక్షన్ ఆఫీసర్ రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్ చార్జిగా వ్యవహరిస్తుండగా కొన్ని సర్కిల్ లలో సెక్షన్ ఆఫీసర్‌ల అవినీతి తారాస్థాయికి చేరింది. వారిపై పదుల సంఖ్యలో పిర్యాదులు వస్తున్నా వారిపై చర్యలు తీసుకోవటంలో పై అధికారులు సహసించటం లేదు. కారణం చర్యలు తీసుకుంటే వారి స్థానంలో ఇంకొకరిని నియమించలేని పరిస్థితి. అందుకే జిహెచ్ఎంసి లోని పలు సర్కిల్ లలో టౌన్ ప్లానింగ్ అధికారులలో భయం లేకుండా పోయింది. ఇటీవల ఈ విభాగంలో నలుగురైదుగురు ఎసిపి స్థాయిఅధికారులు రిటైరయ్యారు కుడా. జోనల్ టౌన్ ప్లానింగ్ విభాగం లలోను అధికారుల కొరత తీవ్రంగా వుంది. ఒక్కో జోనల్ టౌన్ ప్లానింగ్ లో సిపి, డిసిపి, ఇద్దరు లేక ముగ్గురు ఎసిపిలు విధులు నిర్వహించాల్సి వుండగా కేవలం ఇద్దరు ముగ్గురు అధికారులతోనే నెట్టుకొస్తున్నారు. మరి కొత్తగా వచ్చే పదినుండి పన్నెండు మంది సెక్షన్ ఆఫీసర్ లతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం గాడిన పడేనా.....!

## విద్యార్థుల ప్రాణాలను ఆట వస్తువుల చూస్తున్న రెయిన్బో పాఠశాలను సీజ్ చేయాలి

### ఆర్ యు ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు సబ్ కలెక్టర్ ఫిర్యాదు

నందవరం నీలగిరి వార్త (27 జనవరి )
ఆర్ యు ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రాణాలను ఆట వస్తువుల చూస్తున్నటువంటి రెయిన్బో పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ మాట్లాడుతూ నందవరం లో ఉన్నటువంటి రెయిన్బో పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ఒక ఆట వస్తువుల చూడడమంటే బాధాకరమని ఆ పాఠశాల వాహనాలలో పరిమితికి మించి




ఎక్కించుకొవడం వలన దూరదృష్టపు శాత్తుఅదుపుతప్పి తే మాత్రం తీవ్ర ప్రాణ నష్టం వాటిల్లుతుందని బాధను వ్యక్తం చేశారు అదేవిధంగా అక్కడ నడిపేటటువంటి వాహనాలు అయితే వాటికి ఎలాంటి పర్మిట్లు కండిషన్ లేకపోయినా కూడా అదేవిధంగానే నడుపుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు దానికి అదనంగా యూనిఫామ్, బస్ చార్జీలని బుక్స్ ఫీజ్ అని పరీక్ష ఫీజులని అధిక మొత్తంలో వసూలు చేయడం దారుణమని ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా కూడా విద్యార్థులను ఇలా పీడించడం సరికాదని అన్నారు ఇకనైనా జిల్లా అధికారులు దీనిపై దృష్టి ఆ కండిషన్ లేనటువంటి వాహనాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఈ సమస్యపై దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ అర్జీలను పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు శాఖల్లో పెండింగులో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇప్పటి వరకు 19501 అర్జీలు రాగా, 18838 అర్జీలను పరిష్కరించడం జరిగిందని, ఇంకనూ 663 అర్జీలు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ రోజు(71) అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఆయా శాఖల అధికారులు పెండింగులో ఉన్న అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా దినపత్రికల్లో వస్తున్న వ్యతిరేక వార్తలకు రేజాయిన్డర్స్ వెంటనే పంపించాలని తెలిపారు. ఆదివారం రోజున లాంఛనంగా ప్రారంభించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసినందులకు, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినందులకు అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.కొత్తగా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల, మున్సిపల్ లోని ప్రజాపాలన కేంద్రాల్లో నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పై వచ్చిన ఫిర్యాదులను పురస్కరించుకొని దరఖాస్తులను ఫిజికల్ గా పరిశీలించాలని తెలిపారు. ఒకే కుటుంబం లో రెండు, మూడు ఇండ్లు మంజూరు అయినట్లు పత్రికల్లో వచ్చిన వార్తల(ఇతర జిల్లాల్లో) ఆధారంగా పంచాయతీ కార్యదర్శులు మరొకసారి లబ్ధిదారుల ఇండ్లు పరిశీలించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయండి



కర్నూల్ నీలగిరి వార్త (27 జనవరి)
విజయవాడలో ఫిబ్రవరి 5వ తేదీన జరిగే జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ గుండు పోగుల నేపాల్, జయరాజ్ మాదిగ, నాగేష్ మాదిగ, ప్రకాష్ రాజ్, జయన్న, రాజు, జిల్లా నాయకులు టైలర్ రాముడు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ పిలుపునిచ్చారు కర్నూల్ సెంట్రల్ ప్లాజా ఆఫీస్ నందు ముఖ్య నాయకులతో కలిసి సమావేశానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మాదిగ సంఘాల జాతీయ సమావేశం విజయవాడ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు ఫిబ్రవరి 5వ తేదీన జరగబోతున్నందున ఈ కార్యక్రమానికి నాయకులంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మాదిగ సంఘాల అధ్యక్షులు ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు కాబట్టి నాయకులందరూ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఎం జయన్న, కర్నూలు జిల్లా కన్వీనర్ .విజయ్ కుమార్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు విజయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన జిల్లా కానిస్టేబుల్

### కానిస్టేబుల్‌ని అభినందించిన జిల్లా ఎస్పి తుషార్ డూడి

బాపట్ల నీలగిరి వార్త జనవరి 27 :
స్విమ్మింగ్ పోటీలలో బాపట్ల జిల్లాకు చెందిన కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డి జాతీయ స్థాయిలో సత్తా చాటి 4 పతకాలు సాధించాడు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్ పీ తుషార్ డూడి కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డి ను అభినందించారు.స్విమ్మింగ్ లో జాతీయ స్థాయిలో పతకాలు సాధించి బాపట్ల జిల్లా పోలీసు ఖ్యాతీని ఇనుమడిం పజేయడం అభినందనియం అన్నారు. బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని పోలీసు సిబ్బంది క్రీడలలో కూడ సత్తా చాటలని అన్నారు.



## చలో హైదరాబాద్



భీమదేరుపల్లి నీలగిరి వార్త న్యూస్ :

హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం ముల్కనూర్ లో దళిత సంఘాల నాయకులుమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి7న శుక్రవారం రోజున హైదరాబాద్‌లో జరిగే లక్షల డప్పులు, వేల గొంతుల మహాప్రదర్శనను విజయవంతం చేయాలనిహా పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో సోమవారం రోజున భీమదేవరపల్లి మండల అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, శ్రీ సమ్మక్క- సారలమ్మ మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, మాడుగుల గోపి, మాడుగుల తిరుపతి, మాడుగుల వేణు, మాడుగుల శంకర్( డ్రైవర్), కండె చిరంజీవి ఆధ్వర్యంలోహితదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అధిక సంఖ్యలో మాదిగ అనుబంధ కులాలప్రతినిధులు మహాప్రదర్శనను విజయవంతం చేయాలని డప్పులు కొడుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు మాడుగుల ఈశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామ బ్రిడ్జిమీద(నేషనల్ హైవే 563) హనుమకొండ వైపు నుండి లోడుతో వస్తున్నటువంటి %ూా 24ూా%3645 లారీ హుజురాబాద్ వైపు నుండి వస్తున్నటువంటి ద్విచక్ర వాహనం నెంబర్ %ూా 28ఱవీ%5764(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ నెంబర్) ను ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతిచెందినాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సురారం గ్రామానికి చెందిన బచ్చు రాజేశ్వరరావు తండ్రి పేరు పుల్లారావు వయస్సు సుమారు 50సం"ఉన్నట్టుగా గుర్తించారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు..

## ఉత్తమ ఎంపీడీఓగా విజయ్ కుమార్


ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



76 వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా హన్మకొండ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారి చేతుల మీదుగా ఎల్కతుర్తి ఎంపీడీఓ విజయ్ కుమార్ ఉత్తమ ఎంపీడీఓగా పురస్కారం అందుకున్నారు. వీరితో పాటు ఎల్కతుర్తి ఎంపీఓ జి. రవిబాబు ఉత్తమ ఎంపీఓగా దండేపల్లి గ్రామ పంచాయితీ సెక్రెటరీ అఖిల ఉత్తమ గ్రామ కార్యదర్శిగా అవార్డు అందుకున్నారు. ఎల్కతుర్తి మండలానికి చెందిన అధికారులకు మూడు అవార్డులు రావడం సంతోషంగా ఉందని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షలు ఇంద్రసేనా రెడ్డి ఎంపీడీఓ విజయ్ కుమార్ మరియు అధికారులను అభినందించారు, మండల ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు, ఎంపీడీఓకి, ఎంపీఓకి, దండేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శాత్రాజుపల్లి అంగన్వాడి కేంద్రలలో దొంగతనం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




### వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి వార్డులో ఐదు రోజుల క్రితం రెండు అంగన్వాడి కేంద్రలలో చోరీ జరిగింది గ్యాస్ సిలిండర్ తో పాటు నూనె ప్యాకెట్లు దాదాపు 30 పప్పు ప్యాకెట్లు బియ్యం తదితర వస్తువులు దొంగలించినట్లు పలువురు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది అయితే అదే రోజు మూడు మోటార్లు సైతం దొంగలు ఎత్తుకెళ్లినట్టు సమాచారం ఇట్టి విషయం ఐసిడిఎస్ సిడిపిఓ మరియు సూపర్వైజర్ అంజమ్మ ను వివరణ కోరగా శాత్రాజుపల్లి ప్రభుత్వ పాఠశాల లో రెండు అంగన్వాడి సెంటర్లలో వివిధ వస్తువులు దొంగతనం జరిగినట్లు ఇట్టి విషయం వేములవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు మరి ఇంత ఘోరంగా అంగన్వాడి సెంటర్లలో నూనె ప్యాకెట్లు సిలిండర్లు ఎత్తుకుపోవడం దారుణమని చిన్నపిల్లలు బాలింతలకు పెట్టే ఆహారం దోసుకపోవడం దొంగలకు కరెక్టు కాదని గ్రామస్తులు తెలిపారు.

## జాతీయ ఉపాధి హామీ పథకంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు: లక్ష్మణరావు ఠాకూర్



నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్.

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభ స్పెషల్ ఆడిట్ చేయడం జరిగింది. గ్రామంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని ఫీల్డ్ అసిస్టెంట్ అసిస్టెంట్ మరియు గ్రామపంచాయతీ సెక్రెటరీ కార్తీక్ ఆడిట్లో ఫైల్స్ నిర్వహణ సమగ్రంగా సమగ్రంగా లేకపోవడంతో ఆడిటింగ్ అధికారి హెచ్చరించారు. ఈ మీటింగ్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ నాయకులు మన్నె వెంకట్ మన్నె మల్లేశం సాయ గౌడ్ నర్సి ంలు మేదరి ప్రవీణ్ సాయిలు మాణిక్యం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వరంగల్ జిల్లా చైర్మన్‌గా గనిపాక చరణ్

నీలగిరి వార్త



హైదరాబాద్ పట్టణంలోని ఉప్పల్ శిల్పా రామం నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో అవేర్నెస్ కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఫౌండర్ మరియు చైర్మన్ ఎం వి ఎల్ నాగేశ్వరావు తెలంగాణ రాష్ట్ర చైర్మన్లు బునేడు బాల రాజ్ డాక్టర్ భాస్కర్ పవార్ లా చేతుల మీదుగా వరంగల్ జిల్లా చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. గత 15 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలు, ప్రచారాలు అవగాహన సదస్సులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పలు సేవా కార్యక్రమాలు సేవలందిస్తున్న గణిపాక చరణ్‌కు వరంగల్ జిల్లా చైర్మన్‌గా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు చట్టపరమైన హక్కులపై అవగాహన లేదా అనేక మంది నష్టపోతున్నారన్నారు. నాణ్యతలేని వస్తువులపై అవగాహన కల్పించి వారికి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. జిల్లాస్థాయి హక్కుల కమిషన్ ఉంటుందని వస్తు సేవల లోపాలు జరుగుతాయి చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా కంటి పరీక్షలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణాశాఖ డ్రైవర్లకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖా కార్యాలయము లో వంద యాభై మంది డ్రైవర్లకు మరియు రవాణా సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో కంటి శుక్లలు ఉన్నట్టు ఇద్దరినీ మరియు కలర్లను కనుక్కోవడంలో లోపముతో ఉన్న వారిని మరియు పన్నెండు మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి వారిని మరిన్ని పరీక్షల నిమిత్తము జిల్లా ఆసుపత్రికి రావలసిందిగా చెప్పడం జరిగింది ఇట్టి శిబిరం లో జిల్లా రవాణా శాఖా అధికారి వి లక్ష్మన్ మోటారు వాహన తనిఖీ అధికారి వంశీధర్ సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి రజని పృథ్వీరాజ్ వర్మ కర్యాలయ సిబ్బంది. హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ నహీం జహాన్ కంటి వైద్య పరీక్ష నిపుణులు పత్తిపాక శ్రీనివాస్ ఆశా వర్కర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి విద్యాసంస్థల డ్రైవర్స్ నీశ్నతులు అని వారి అనుభవాలు సమాజానికి ఉపయోగపడేలా రహదారి భద్రత ప్రచారకర్తలుగా వ్యవహారించాలి అని జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా ఎస్.పి.ఆర్ స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా విద్యాసంస్థల డ్రైవర్స్ మరియు లారీ డ్రైవర్స్ నీ ఉద్దేశించి ప్రసంగించారు.

అవగాహన కార్యక్రమంలో కళాబృందం ఆధ్వర్యంలో గీతలాపన మరియు వీడియోలా ద్వారా ప్రమాదాలు జరగటానికి కారణలు వివరిస్తూ కార్యక్రమం ప్రారంభించారు.. జె. శ్రీనివాస్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ మనం వెళ్ళే మార్గం అని ఆశ్రద్ధ మరియు అతినమ్మకంతో ఉదాసినంగా వాహనాలు నడుపరాదు అని విద్య సంస్థల డ్రైవర్స్ కి సూచనలు చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్. టి. ఏ. మెంబెర్ ఎజాజ్ ఖాన్, ఎస్.పి.ఆర్ స్కూల్ కరెస్పాండెంట్ మారుతీ రావు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్. నాగలక్ష్మి మరియు అత్యంత శ్రద్ధాసాక్తులతో కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్స్ కి, ఎస్. పి. ఆర్ స్కూల్ యాజమాన్యం కి ధన్యవాదములు తెలిపారు.

## అంబేద్కర్ చౌక్ వద్దవిగ్రహం వద్ద స్వీట్లు పంపిణీ



### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జింక శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కి కేంద్ర ప్రభుత్వం ఆయన చేసిన ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి ప్రతిష్టత్మాకంగా గౌరవించి ప్రకటించి ప్రజా వ్యవహారాలు క్రింద వారి సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డును ప్రకటించడం చాలా హర్షించ దగ్గ విషయం ఎమ్మార్పీఎస్ ఉద్యమమే కాకుండా వృద్ధులు వితంతువుల వికలాంగుల పింఛన్ గుండె జబ్బుతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా వైద్యం చేయాలని ఆరోగ్యశ్రీ వంటి అనేక ప్రజా సమస్య లపై తనదైన శైలిలో ప్రశ్నినిస్తూ అనేక పథకాలను ప్రభుత్వాలాచె అమలు చేపించిన నాయకులు మందకృష్ణ మాదిగ ప్రజా పోరాటాలను గుర్తించి ఈ అవార్డు ను ప్రకటించడం మాదిగ జాతి యొక్క ఆత్మ గౌరవనికి ప్రతీక అని థామస్ హర్షం వ్యక్తం చేశారు.

## లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యములో ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు



### రేకుర్తి లయన్స్ హాస్పిటల్ వారి సహకారముతో ఉచిత కంటి పరీక్షలు మరియు ఆపరేషన్లు

### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కట్కాం శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ ప్రజలకు మరియు చుట్టూ గ్రామాల ప్రజలకు తెలియ చేయునది ఏమనగా తేదీ 28 న మంగళవారం రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2.00 వరకు వేములవాడ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యములో రేకుర్తి లయన్స్ హాస్పిటల్ వారి సహకారముతో ఉచిత కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించ బడును కావునా ప్రజలందరూ ఇట్టి అవకాశం ఉపయోగించుకొని ఉదయం ఆర్యవైశ్య భవన్ కు రాగలరని కోరుచున్నాము అని కటకం శ్రీనివాస్ లయన్స్ మారం కుమార్ లాయిన్ జోన్ చైర్మన్ తెలిపారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం



భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:

హనుమకొండ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం లో సంక్రాంతి పండగ 2026 సంవత్సరంలో జరిగిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని జాతరలో నీ ఆదాయాన్ని మంగళవారం రోజున దేవస్థానం హుండీ లెక్కింపును చేపడుతున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు.

భీమదేవరపల్లి ,నీలగిరి వార్త న్యూస్ :



హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్ పట్టణంలో సోమవారం రోజున సమావేశంలో బి.సి జేఏసీ నాయకుడు డాక్టర్ ఎదులాపురం తిరుపతి మాట్లాడుతూ, సమస్త బిసి విద్యార్థి,ఉద్యోగ,మేధావుల కార్మిక,కర్షక,సామాజిక కార్యకర్తలు, మహిళలు,బీ.సీ రాజకీయ నాయకులు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరికి బీ.సీ లు అందరూ కదిలి రావాలని అన్నారు. 2025 ఫిబ్రవరి 02న ఆదివారం రోజున సమాజానికి జరుగుతున్న వివక్షతలను, అలాగే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీ.సీలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టే విధంగా బీ.సీ ప్రజలను చైతన్య పరచాలని రాజ్యాధికార దిశగా సమాయత్తం చేయడానికి బీ.సీ కులస్తులందరిని ఆహ్వానిస్తున్నాం అని బిసి పొలిటికల్ జే.ఏ.సీ వరంగల్ వారు అన్నారు. బీసీలు అందరూ ఏకతాటిపైకి వచ్చి జిల్లా కేంద్రంలో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరిని సభను విజయవంతం చేయగలరని కోరారు.

## వేములవాడ పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు రామతీర్థ పు మాధవి రాజు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ సమగ్ర అభివృధే ధ్యేయంగా మా మున్సిపల్ పాలకవర్గం పని చేసిందని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం ముగుస్తున్నందున మా చైర్మన్ ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే చేన్నమనేని రమేష్ బాబు మాజీ మంత్రి శాసనసభ్యులు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలుపు తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఈ 5 సంవత్సరాల పదవి కాలంలో మాకు సహకరించిన పాలకవర్గ సభ్యులకు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ చల్మెడ లక్ష్మీనరసింహారావు బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అధికారులకు అనధికారులకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు వేములవాడ పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు. తెలుపుతున్నామన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో అరుదైన చికిత్స



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి లో రాజన్న సిరిసిల్ల జిల్లా రాళ్ళపేట గ్రామానికి చెందిన 53 సంవత్సరాల మహిళకి ఫిల్లోడ్స్ టూమర్ అనే రొమ్ములో గడ్డని ప్రత్యేక అరుదుగా ఇచ్చే మత్తు ద్వారా వైద్య బృందం తొలగించారు మామూలుగా నరం ద్వారా శరీరం మొత్తం మత్తు వచ్చేలా చేసి గడ్డని తొలగిస్తారు. అలా కాకుండా వేములవాడ లో ఉన్న మత్తు వైద్య బృందం డా.పెరికె తిరుపతి డా.రవీందర్ డా.రాజశ్రీ డా.ప్రియాంక డా.సిద్దార్థ్ మరియు ఇతర సహాయక సిబ్బంది కలిసి రీజినల్ తొరసిక్ ఎపిడ్యూరల్ అనే పద్ధతిలో మత్తు మందుని పంపి రోగికి ఆపరేషన్ సమయంలో అలాగే ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు నొప్పి పూర్తిగా తెలవకుండా ఉండే విధంగా చేశారు.ఇట్టి ఆపరేషన్ నీ సీనియర్ సర్జన్ డా. పెంచలయ్య నేతృత్వంలో డా.రాజేంద్ర డా జెస్సీ డా.రత్నకుమారి మరియు ఇతర సహాయక సిబ్బంది ఝాన్సీ బ్లొసం కలిసి విజయవంతంగా నిర్వహించారు.

# దేవరకొండ మున్సిపాలిటీ నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే బాలు నాయక్



నీలగిరి వార్త దేవరకొండ

దేవరకొండ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, కో అప్షన్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరైనారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, మరియు కో అప్షన్ సభ్యులకు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ మరియు వార్డు సభ్యులు పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని హృదయపూర్వకంగా అభినందించి,పట్టణ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. బాధ్యతల నుంచి విరమించినా, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందరూ అందుబాటులో ఉండాలని, సమాజానికి తాము చేసిన సేవలు సదా గుర్తుండిపోతాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ ఎంపిపి జాని యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్,ఏ ఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ సంఘం పట్టణ నూతన యాదవ సంఘం అధ్యక్షుడిగా నల్లగాసు విజయ్ నియామకం



దేవరకొండ నీలగిరి వార్త

అఖిలభారత యాదవ సంఘం దేవరకొండ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నల్లగాసు విజయ్ నియామకం చేస్తున్నట్లు జిల్లా యాదవ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యలమ్మ దేవాలయంలో యాదవ సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. యాదవుల ఐక్యత యాదవుల సమస్యలపై పోరాడుతూనే మద్దెలమ్మ దేవాలయం నిర్మాణం తోపాటు యాదవ సంఘం భవన నిర్మాణాన్ని చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని వార్డుల వారీగా అధ్యక్షులు నియామకం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ ,నేతల వెంకటేష్ యాదవ్, కొంఢ్ర శ్రీశైలం మల్లేశ్వరి యాదవ్, మల్లయ్య, నోముల యాదయ్య, నేతల నరసింహ యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్ డిష్, బచ్చనబోయిన యాదయ్య యాదవ్ ,నేతల శ్రీనివాస్ భాగ్యలక్ష్మి యాదవ్, నేతాల యాదయ్య యాదవ్, బత్తుల లింగం యాదవ్ ,ఇచ్చి రాములు యాదవ్, గెలమూని రాములు యాదవ్, మండల నరేష్, నక్క వెంకటేష్ ఎల్ఐసి, గెలమోని యాదయ్య యాదవ్, పురోహితులు గంప శశి కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## మండల బీసీసంఘంప్రధాన కార్యదర్శి... కోల ఆంజనేయులు.



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 27

మునగాల:ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆరు గ్యారెంటీ ల హామీలో. భాగంగా నాలుగు పథకాలను ఆర్భాటంగా ప్రకటించి నిన్న జనవరి 26 తారీఖున లాంఛనంగా ప్రారంభించి మా గ్రామమైన తాడువాయిలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఎంచుకొని. ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు కానీ అందులో చాలామంది పేద కుటుంబాలకు చెందిన వ్యక్తులకు ఒంటరి మహిళలకు. వారు ప్రకటించిన లిస్టులో పేర్లు లేకపోవడం బాధాకరమని మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కోల ఆంజనేయులు. ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఆంక్షలు లేకుండా అందించాలని. జాబ్ కార్డుతో పని దినాలతో సంబంధం లేకుండా. అందించాలని అధికారులు నిబద్ధతతో పనిచేసే అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి అన్యాయం జరగకుండా చూడాలని. లేనిచో బాధితుల పక్షాన పోరాటాలకు సిద్ధమని అన్నారు.

# చలో నల్గొండ రైతు మహా ధర్నా

## రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్ పై జంగసైరన్ రైతులకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టేందుకు రైతుల పక్షాన బిఆర్ఎస్ రైతు ధర్నా



మద్దిరాల నీలగిరి వార్త జనవరి 28.

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు వాయిదాలతో ప్రజలను మభ్య పెడుతూ సంక్షేమ పథకాలను ఎగ్గొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం ఉదయం 10:00 లకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు పాల్గొనే రైతు మహా ధర్నా కు మండలం లోని అన్ని గ్రామాల నుండి మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాం రెడ్డి మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి కోడి శ్రీను జిలకర చంద్రమౌళి వడ్డాణం మధుసూదన్ కోతి సుధీర్ రెడ్డి మారెల్లి యాకయ్య మల్లాల నర్సయ్య భాషబోయినసోమయ్య బిఎస్ దామెర్ల వెంకన్న రేసు వెంకన్న బద్దం అమృత రెడ్డి సంజీవరెడ్డి గోల్కొండ మల్లేష్ బొబ్బిలి ఉప్పలయ్య భూతం మల్లయ్య మల్యాల రామ్మూర్తి రావుల సైదులు వడ్డే వెంకన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశుగణనకు సమగ్ర సమాచారం అందించండి

## పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు విశ్వేశ్వరరావు



దేవరకొండ నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా జరుగుతున్న 21వ అఖిలభారత పశుగణన లో భాగంగా ఇళ్ల వద్దకు వచ్చే విషయ సేకరణ దారులకు సమగ్ర సమాచారం అందించాలని జిల్లా పశు వైద్య శాఖ సహాయ జిల్లావ్యాప్తంగా 163 మంది ఫిబ్రవరి 28వ తేదీతో పశుగణన పూర్తవుతున్నందున సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ప్రతి ఐదేళ్లకోసారి జరిగే గణన ఆధారంగా పశుసంవర్ధక శాఖ మార్గదర్శకాలు రూపొందించుకొని ముందుకెళుతుందని తెలిపారు. ఈ సర్వేలో ఆయా రైతులకు చెందిన అన్ని రకాల పశువులు గేదెలు మేకలు గొర్లు కుక్కలు పందులు కోళ్లు ఇతర పక్షుల వివరాలు సేకరిస్తారని తెలిపారు. పశుగణనకు వచ్చే సిబ్బందికి తగిన సమాచారం ఇవ్వాలని రైతులను కోరారు. పశు గణన ద్వారా ఆయా ప్రభుత్వాలు బడ్జెట్లో కేటాయింపు పథకాల రూపకల్పన చేస్తాయని ఎంతో ముఖ్యమైన ఈ సర్వేను విజయవంతం చేసేందుకు రైతులు సమగ్ర సమాచారం ఇచ్చి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక పశు వైద్యాధికారులు డా. నాగయ్య, ధనలక్ష్మి, రవి ,యమున, గుమ్మడవెల్లి శ్రీనివాస్ ,సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహకు ఘన సన్మానం

## కౌన్సిలర్లను సైతం సన్మానించిన శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ పురపాలక మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహతో పాటు కౌన్సిలర్లు ను పురపాలక పాలక వర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవీకాలం పూర్తయిన సందర్భంగా స్థానిక పురపాలక కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులుగా కొనసాగుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహని ఎమ్మెల్యే తో పాటు శ్రీ గరుడ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ కార్యదర్శి కార్యవర్గ సభ్యులతో కలిసి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్,ఇమ్మడి భద్రయ్య , నక్క వెంకటేష్ యాదవ్,చిదేళ్ళ వెంకటేశ్వర్లు, బెజవాడ నరేందర్, దొడ్డి వెంకటేశ్వర్లు,పున్న వెంకటేశ్వర్లు ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

## "గ్రామశాఖఅధ్యక్షులకు నియమాక పత్రాలు అందజేస్తున్న" ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ"





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 27

మునగాల:మండలపరిధిలోని రేపాల మరియు సీతానగరం గ్రామాలలో, ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులను ఏకగ్రీవంగాఎన్నుకొని ఎమ్మార్పీఎస్ కండవ కప్పి నియామకపత్రాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్, మునగాల మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ మరియు ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగలు ఈ సందర్భంగా మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ మాట్లాడుతూ, గౌ" శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7వ తారీకు హైదరాబాదులో జరుగు వెయ్యి గొంతులు,లక్షడప్పులు కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం కోసం మండలంలోని రేపాల సీతానా గారం గ్రామాలలో ప్రతి ఇంటి నుంచి డప్పుతో భాగ్య నగరానికి కదిలిరావాలని ఇది మాదిగల ఆత్మగౌరవం మరి యు వర్గీకరణకోసంచేస్తున్న పోరాటంఅని,భావితరాల భవి ష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగాఎం.ఎస్.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ,వికలాంగుల హక్కుల పోరాటసమితి జిల్లాఅధికార ప్రతినిధి పేరెల్లి బాబు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, పాల్గొన్నారు. రేపాల గ్రామకమిటీ గ్రామశాఖఅధ్యక్షులు: మేరీగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు: సోమపంగు సాయికుమార్. మరియు జంగపెల్లి క్రిష్ణ, ప్రధానకార్యదర్శి: సోమపంగు సాయిరాం, కార్యదర్శి: మేరిగ లక్ష్మణ్. మరియు సోమపంగు ఉపేందర్, కోశాధికారి:సోమపంగు వెంకన్న. మరియు గంటా బాబు, సీతానాగారం గ్రామకమిటీ గ్రామశాఖఅధ్యక్షులు: పుల్లూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు: పుల్లూరి సందీప్, మరియుసురపల్లి ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి: సురపల్లి వేణు, కార్యదర్శి: సిరపంగి వినయ్, కోశాధికారి: పుల్లూరి మణేష్, రెండు గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శిమల్లు నాగార్జునరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలో హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జనవరి 26న రైతులందరికీ రైతు భరోసా బ్యాంకులో జమ చేస్తానని చెప్పి నేటికీ జమ చేయకుండా రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇస్తానన్న 12 వేల రూపాయలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. మహిళలకు ఇస్తామన్న 25 వందల రూపాయలు, ప్రభుత్వం పెంచుతామన్న పింఛన్లు వెంటనే పెంచాలన్నారు. హామీలను ప్రభుత్వం అమలు చేయకపోతే భవిష్యత్తులో ప్రజలందరిని సమీకరించి ప్రజా పోరాటాలను నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నె మ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, పారేపల్లి శేఖర్రావు నాగారపు పాండు, మట్టిపల్లి సైదులు ,కోట గోపి ,చెరుకు ఏకలక్ష్మి ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా వీడ్కోలు సన్మాన మహోత్సవం

## మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌లను ఘనంగా సన్మానించిన కమీషనర్, అధికారులు.



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడుకోలు సన్మాన మహోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం హాజరయ్యారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు సూర్యాపేట పట్టణ అభివృద్ధిలో సహకరించిన కౌన్సిల్ పాలకవర్గానికి,మున్సిపల్ అధికారులకు, శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పాలకవర్గం సూర్యాపేట చరిత్రలోనే ఎంతో ఆదర్శంగా ఉంటుందని అన్నారు. ఎందుకంటే కరోనా వ్యాధి వ్యాపిస్తున్న లెక్కచేయకుండా ప్రజల్లో ఉండి ప్రజల ప్రాణాలు కాపాడి అదేవిధంగా కలకాలం నిలిచిపోయే విధంగా ఉన్నత కార్యాలయాలు, మెడికల్ కాలేజ్ మీనీ ట్యాంక్ బండ్ లాంటివి మరెన్నో నిర్మించి సూర్యాపేటకు బహుమతిగా అందించామని అన్నారు. ఐదు సంవత్సరాలు ప్రజల్లో ఎలా ఉన్నారో ఇకపై కూడా ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను నెరవేరుస్తూ మరల ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించి కౌన్సిల్ పాలకవర్గంలో నిలుస్తారని ఆశిస్తున్నానని అన్నారు. అనంతరం కౌన్సిలర్ అందరూ వారి వారి అనుభవాలను తెలియజేస్తూ వారిని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కౌన్సిలర్ల పదవీకాలం తీరినప్పటికి చింతపడాల్సిన అవసరం లేదని, మీరు ప్రజలకు అధికారులకు మార్గదర్శకులుగా ఉండి ప్రజల సమస్యలు ఎప్పుడు తీసుకువచ్చిన వాటిని నెరవేర్చుటకు నేను, మా అడ్మినిస్ట్రేషన్ మీకెప్పుడు అందుబాటులో ఉంటామని కమిషనర్ అన్నారు. అనంఇ కౌన్సిలర్లు అందరికీ సన్మానం చేసి వారి చిత్రపటాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఈ ఈ కిరణ్, డి ఈ సత్య రావు, రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ ఐ గౌస్, టిపిఓ సోమయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ ను సన్మానించిన ఎమ్మెల్యే



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన 20 వ , వార్డు మాజీ కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తవడంతో పురపాలక కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కొండ్ర మల్లేశ్వరి శాలువతో ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు. ఐదు సంవత్సరాలు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండ్ర శ్రీశైలం యాదవ్ ,మాజీ కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్, పున్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన 8 వార్డు కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తవడంతో పురపాలక కార్యాలయంలో సోమవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నేతాల భాగ్యలక్ష్మిని శాలువతో ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు. ఐదు సంవత్సరాలు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, కొండ్ర శ్రీశైలం యాదవ్ ,మాజీ కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్, పున్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల సూపర్డెంట్‌గా డాక్టర్ రవి ప్రకాష్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల నూతన సూపర్డెంట్‌గా డాక్టర్ రవి ప్రకాష్ సోమవారం నియమితులయ్యారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆయన నియమితులైనట్లు ఆస్పత్రి వర్గాలు తెలి పాయి. మత్తు డాక్టర్ గా కొనసాగుతున్న ఆయన ఆసుపత్రి వైద్యుల సమన్వయంతో ఆసుపత్రి అభివృద్ధి పేద ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు సమన్వయంతో పని చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్



మద్దిరాల నీలగిరి వార్త జనవరి 28

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్ చేయడం జరిగినది మద్దిరాల మండల పరిధిలోని జి కొత్తపల్లి గ్రామం వద్ద సోమవారం ఉదయం 8 గంటలకు జి కొత్తపల్లి గ్రామానికి చెందిన బొబ్బిలి బయ్యయ్య తండ్రి కాంతయ్య అను అతను తన సొంత ట్రాక్టర్ నెంబర్ %ూ 29ూ%7620 గల ట్రాక్టర్ తో జి కొత్తపల్లి వాగు నుండి మద్దిరాల గ్రామానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా జి కొత్తపల్లి గ్రామం వద్ద పట్టుకొని ట్రాక్టర్ సీజ్ చేసి బొబ్బిలి బయ్యయ్య పై కేసు నమోదు చేయడం జరిగినదని స్థానిక ఎస్సై వీరన్న తెలిపారు మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# జిమ్నాస్టిక్స్ లో ఆల్ ఇండియా యూనివర్సిటికి ఎంపికైన గురుకుల డిగ్రీ విద్యార్థిని



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం కాకతీయ యూనివర్సిటీ సంబంధించి జిమ్నాస్టిక్ సెలక్షన్స్ జే ఎన్ ఎస్ స్టేడియంలో జరిగాయి ఇందులో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో %దీూ% తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని %+%.రాజ్యలక్ష్మిజిమ్నాస్టిక్స్ విభాగంలో ఆల్ఇండియా యూనివర్సిటీకి సెలెక్ట్ ఐనదని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. పద్మ తెలిపారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ||వి. రాధిక , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్|| ఎం .మమత కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: నారా చంద్రబాబు నాయుడు



నీలగిరి వార్త:-

వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారపూర్వకంగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ గారు నారా లోకేష్ ను ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మానిఫెస్టో లో పెట్టాలని కోరగా ఆ నాడు లోకేష్ చంద్రబాబు నాయుడు ను

అదే విధంగా పవన్ కళ్యాణ్ ఒప్పించి మానిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టడం జరిగింది. మానిఫెస్టో లో పెట్టడంతోపాటు ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం 'మాఘ శుద్ధ విదియ ' తిథి నాడు నిర్వహించాలని జీవో నెంబర్ 181 ని విడుదల చేసింది ఎన్డీయే ప్రభుత్వం. ఆర్యవైశ్య ఇలవేల్పు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.

ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు తెలిపారు. నాడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నామని చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ఆధ్వర్యంలో వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ , అవోప మహిళా విభాగం అధ్యక్షురాలు ఆరవీటి నిర్మల గారు,ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీ సేగు షణ్ముఖం , విబిజి గ్రూప్ ఫౌండర్ ఎం.రాజు , ఆర్యవైశ్య సత్ర సముదాయం సెక్రటరీ బ్రహ్మం మరికొందరు ఆర్యవైశ్య నాయకులు నంద్యాల నాగేందర్, పత్తి హిమబిందు, పల్లపోతు వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈనెల 31 వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పిలుపునిచ్చారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించొద్దు

**ప్రజా ఏక్త పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ దీక్ష**




నీలగిరి వార్త హైదరాబాద్:-

తెలంగాణ రాష్ట్రంలోని తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని కోరుతూ ఆదివారం ప్రజాఏక్త పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును ప్రభుత్వం కొనసాగించాలని కోరారు.భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేయడం మాత్రమే కాదు. . పొట్టి శ్రీరాములు తన జీవితమంతా తెలుగు జాతి సంస్కృతిని, వైభవాన్ని విస్తరింప చేయడానికి కృషి చేశారని ఆయన చెప్పారు. అందుకే తెలుగు యూనివర్సిటీకి ఆ పేరు పెట్టారని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యతతో పెట్టిన పేరును తొలగించవద్దని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు అభిమాన సంఘం (ఏ పి ఒంగోలు)అధ్యక్షులు నాగ ఆంజనేయులు పాల్గొని 36 గంటలుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బోనాల శ్రీనివాస్ కు నిమ్మరసం అందించి దీక్ష పిరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీక్ష తాత్కాలికమే అని, రానున్న రోజుల్లో ఆందోళనలను కొనసాగిస్తామని, వివిధ రూపాల్లో పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఏక్తా పార్టీ నాయకులు సాంబ రవీందర్, నరేష్ దుప్పల, ఎంకే నరేందర్, రాచర్ల విష్ణు, కొల్ల శ్రీధర్, పెద్ద ఎత్తున తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆర్థికంగా బలోపేతం లక్ష్యం.

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం సంగెం మండలం నల్లబెల్లి గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. స్వయం సహాయక సంఘాలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ భూములలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటును ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని,సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే,పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్కో డిస్టిక్ మేనేజర్ మహేందర్ రెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్

- 9 నెలల సమయంలో కోట్లలో అభివృద్ధి
- నిత్యం సమీక్షలు, సమావేశాలతో ఊరుకులు, పరుగులు
- చైర్మన్ గడ్డం ఇందుప్రియ విస్తృతంగా పర్యటనలు, తనిఖీలు
- షబ్బీర్ అలీ సహాయంతో అభివృద్ధి దిశగా కామారెడ్డి
- గడువు ముగిసినా ప్రజలతోనే ఉంటానని అంటున్న చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణలో భాగంగా కామారెడ్డి మున్సిపాలిటీలో జరిగిన రాజకీయ సమీకరణలో భాగంగా కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్పర్సన్గా కొనసాగిన గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డికి చైర్పర్సన్ పదవి దక్కడంతో ఆమె అనతీకాలంలో కామారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలోకి పరుగులు తీయించి బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు. టిఆర్ఎస్ లో కొనసాగిన ఆమె సార్వత్రిక ఎన్నికల సమయంలో కామారెడ్డి నుండి రేవంత్ రెడ్డి పోటీ చేస్తున్న తరుణంలో ఆమె బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతో పాటు మాజీ మంత్రి షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహదారు గా బాధ్యతలు చేపట్టిన నుండి జిల్లా రాజకీయాల్లో బిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్పర్సన్ నిట్టూ జహ్నావిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి చైర్పర్సన్ పదవిని దక్కించు కున్నారు. తాను చైర్పర్సన్గా బాధ్యతలు చేపట్టిన నుండి ప్రతిరోజు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని అన్ని వార్డుల సమస్యలపై సమీక్షలు నిర్వహిస్తు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వ చ్చారు. కేవలం 9 నెలల్లోనే పలురకాల అభివృద్ధి పథకాలను చేపట్టి కామారెడ్డి ప్రజల కుటుంబ సభ్యురాలుగా మారిపోయింది. వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో ప్రజలతో అమ్మ, నాన్న, అన్నయ్య, అక్క అంటూ సంబోదిస్తూ ఈ సమస్యలను తీర్చడమే తన బాధ్యత అంటూ మీకు ఏ సమస్య ఉన్న మీ తోబుట్టువుగా నేను ఉన్నాను అంటూ వారికి దీమాను ఇస్తూ వారితోనే మమేకమయ్యారు. ప్రభుత్వ సలహదారు మహమ్మద్ ఆలీ షబ్బీర్ సహకారంతో మున్సిపాలిటికి ఆరు కొట్ల నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి పనులను చేశారు. పట్టణంలో తాగునీటి పరిష్కారం కోసం వార్డుల్లో కోటి రూపాయల నిధులతో బోర్లు వేయించారు. బోర్ల మరమ్మత్తులకు 30 లక్షలు కేటాయించి తాగునీటి సమస్య తలెత్తకుండా చూశారు. పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా మార్చడంలో భాగంగా చెత్త సేకరణ కోసం ప్రధాన చౌరస్తాలలో, కాలనీల్లో ఐదు లక్షలతో చెత్త బుట్టలను ఏర్పాటు చేసి పట్టణ అబి ,వృద్ధికి అడుగులు వేశారు. సామాజిక కార్యక్రమాలలో తన భర్త చంద్రశేఖర్రెడ్డితో పాటు ఆమె పాల్గొని తమవంతు కృషి చేశారు. గత వర్షకాల సీజన్లో భారీ వర్షాలతో పట్టణంలోని లొతట్టు ప్రాంతాల్లో జల మయం కావడంతో వారికి అండగా ఉండేందుకు వర్షాన్ని సైతం లెక్క చేయకుం డా



కాలనీల్లో తిరుగుతూ వారికి ఇబ్బందులు తలెత్తకుండా అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

కామారెడ్డి పట్టణ అభివృద్ధికి షబ్బీర్ అలీ సహకారం కొండంత

2019లో మున్సిపల్ స్థానాలు పెరగడంతో కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డులతో అతిపెద్ద మున్సిపాలిటీగా ఏర్పాటైంది. మున్సిపాలిటిలో అనేక రాజకీయ పరిణామాల నడుమ కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్గా గడ్డం ఇందుప్రియ బాధ్యతలు స్వీకరించారు. గడిచిన 9 నెలల్లోనే మాజీమంత్రి షబ్బీర్అలీ సహకారంతో ఆరుకోట్ల రూపాయిలతో పాటు అదనంగా మరిన్ని నిధులు రాబట్టడానికి తీవ్ర కృషి చేశారు. మాస్టర్ ప్లాన్ భాగంగా ఇండస్ట్రియల్ 'జోన్ ఎత్తివేత విషయమై బాధిత రైతులు ఆమెను కలవగా మాస్టర్ ప్లాన్ రద్దు విషయంలో తాను ఎప్పటికి రైతులు వెంట ఉంటానని, తాను కూడా రైతు బిడ్డేనని మాస్టర్ ప్లాన్ రద్దు అయ్యే అయ్యే వరకు మీతోనే ఉంటూ సీఎం దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, సహకారంతో తీసుకెళ్లడానికి తాను సిద్దంగా ఉ న్నానని బాధిత రైతులకు భరోసా కల్పించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు మున్సిపల్ పట్టణ పరిధితో పాటు పరిసర గ్రామాల్లో స్వచ్ఛంద కార్యాక్రమాలు చేపడుతూ ప్రజలలో ప్రజలతో కలిసిపోయి పట్టణ అభివృద్ధికి తోడ్పడుతున్నారు.

# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి 27:

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు.

భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు.

15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# బి బి ఎం ఎలక్ట్రికల్ బైక్ అండ్ మోటార్స్ షోరూం ప్రారంభం




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం 28వ డివిజన్లోని సంతోషిమాత కాల్ నిలో శ్రీరాముల సురేష్ ఆధ్వర్యంలో సూర్య మోటార్స్ షోరూం బిబిఎం ఎలక్ట్రికల్ బైక్స్ అండ్ మోటార్స్ %జవీణ%. ఉ షారాణి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమం ఎండీలు, శంకర్ రామారావు షోరూం ఎండి శ్రీరాముల సురేష్ నిర్వహించినారు.ఈ సందర్భంగా బీవీఎంసీఎండి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్య నివారణ కొరకు ఎలక్ట్రికల్ వాహనాలను తయారీ విషయంలో ప్రోత్సహిస్తున్నారని, అందువలనే హైదరాబాదులో బిబిఎం ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి సామాన్యునికి అందుబాటులో ఉండే విధంగా వాహనాలు తయారు చేసి ఇస్తున్నామని, ఈరోజు వరంగల్లో ప్రారంభించిన షోరూమ్ తో తెలంగాణ రాష్ట్రంలో 13 షో రూములు అయినాయని, రాబోయే రెండు మాసంలలో ఎలక్ట్రిక్ బైక్ మరియు ఆటో కూడా అందుబాటులోకి తెస్తామని తెలియజేసినారు. సూర్య మోటార్స్ వరంగల్ జిల్లా. %వీణ%. శ్రీరాముల సురేష్ గారు మాట్లాడుతూ మూడు మాంసంల క్రితం బిబిఎం కంపెనీకి వెళ్ళినప్పుడు బండి తయారీ వారి యొక్క పద్ధతి నచ్చి, పర్యావరణాన్ని కాపాడుదాం- పెట్రోల్ ఖర్చును వదిలేద్దాం అనే నినాదంతో ఈ బిబిఎం ఎలక్ట్రికల్ వాహనాల ద్వారా కాలుష్య నివారణ తగ్గించాలనే లక్ష్యంతో ఈరోజు వరంగల్ నగరంలోని 28వ డివిజన్లో షోరూం నెలకొల్పినమని దీని ద్వారా ప్రజలందరూ అలుస్య నివారణకు తోడ్పడాలని కోరినారు కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, 28వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి గందె కల్పన నవీన్, శ్రీరాముల సునీత సురేష్, నరేష్, టైగర్ రమేష్ సుధాకర్ రాజు సతీష్ యాకోబు శ్రీనివాస్ లతక్క కుమారస్వామి రూపేష్ రమేష్ కన్నా సలీం భాయ్ రవి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బిబిఎం ఫ్యాక్టరీ యజమానులు సీఎం ఉ షారాణి , ఎండీలు, శంకర్, రామారావు గారెలు రామారావు, సీనియర్ లీడర్స్ టైగర్ రమేష్, పార్వతి కుమారస్వామి, సుధాకర్, లత, సతీష్, సాగర్, రాజు,

# 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల సభకు మద్దతు

**వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మాదిగ ఉప కులాలు అన్ని రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని. మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని హంటర్ రోడ్డు ప్రాంతంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో జరగనున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తలపెట్టిన లక్ష డబ్బులు . వెయి గొంతులు భారీ సభకు మాదిగల ఐక్య సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభ విజయవంతం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం. సుప్రీంకోర్టు ఇ చ్చిన తీర్పు ప్రకారం ఏ బి సి డి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్ . నాయకులు ధర్మారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ సత్య శారద.**

**బోర్డు ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వచ్చే ఫిబ్రవరి 3 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రయోగ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు.సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ ప్రయోగ పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 3 నుండి జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభించబడుతాయని, నాలుగు విడుతల్లో జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 1496 మంది ప్రథమ సం, 3484 మంది ద్వితీయ సం. విద్యార్థులుమొత్తం 4980 మంది ప్రయోగ పరీక్షకు హాజరు కానున్నారు. ఈ సారి ప్రయోగశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుండి పర్యవేక్షించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ, విద్యుత్, ఆర్టీసీ, విద్య, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పరీక్షలు ఉ దయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహిస్తున్నందున విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి (ఇన్చార్జి) మాధవ రావ్,డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన సదస్సు





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ షైన్ హైస్కూల్ ఫోర్ట్ రోడ్డు లో 100 విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి వివరిస్తూ మీ పేరెంట్స్ టూవీలర్ పై వెళుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లకూడదని, వెహికల్ సంబంధించి డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, మైనర్లు ఉంటే డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, డ్రైవింగ్ చేయడానికి లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాదకరంగా రాష్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ చేయొద్దని చెప్పి, ఈ విషయాలు కూడా మీ పేరెంట్స్ తో డిస్కస్ చేయాలని హెల్మెట్ పెట్టుకుంటేనే స్కూల్ కి తీసుకెళ్లాలని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సిఐతో పాటు,షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ కుమారస్వామి, ప్రిన్సిపాల్ మానస , పాఠశాల స్టాప్,%రాజ% అజయ్, ఆసిఫ్ లు పాల్గొన్నారు.

## సురక్షిత గ్రామాలను నిర్మించడంలో భాగస్వామ్యం అవుదాం -ఎస్ఐ అనంత రాములు.

**ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పాఠశాల బాలబాలికలకు అత్యంత సురక్షిత ప్రదేశం - మండల విద్యాశాఖాధికారి - రమణయ్య.**

**బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క సమగ్ర అభివృద్ధికి అడ్డుగోడలా మారతాయి - సీడీపిఓ శారద శాంతి.**






ముదిగొండ నీలగిరి వార్త జనవరి 27

అందరం కలిసి కట్టుగా ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే అక్రమ రవాణా లేని బాల్యవివాహాలు లేని గృహహింస నిర్మూలించబడిన గ్రామాలను నిర్మించడం సుసాధ్యమవుతుందని ఎస్ఐ అనంత రాములు పిలుపునిచ్చారు .స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముదిగొండ నందు మండల పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు, అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశా వర్కర్లకు మరియు గ్రామ కార్య దర్శులకు గ్రాస్ రూట్ స్టేక్ హోల్డర్స్ ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని ఇది గ్రామాలకు కూడా విస్తరించడం ఆందోళన కలిగించే అంశమని కావున ప్రతి ఒక్కరూ అక్రమ రవాణా పట్ల అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు మానవ శరీరంలో ప్రతి అవయవం విలువైనదేనని వాటిని మన నుంచి మాత్రమే తీసుకోగలరని ఏ ల్యాబ్ లలో తయారు కాదని కావున అపరిచిత వ్యక్తుల పట్ల మరియు తెలిసిన వారైనను వారి ప్రవర్తన పట్ల జాగ్రత్త వహించాలని హితవు పలికారు ముఖ్యంగా బాలికలు మహిళలే ప్రధాన లక్ష్యంగా అక్రమ రవాణా దారులు పనిచేస్తారని లైంగిక దోపిడీ బానిసత్వం కూడిన శ్రమదోపిడి జరుగుతుందని అన్నారు ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించిన ఇబ్బంది పెట్టినా ఎటువంటి సమస్య అయినా వెంటనే పోలీస్ హెల్ప్ లైన్ డయల్ 100 కు ఫోన్ చేసి రక్షణ పొందాలని తెలిపారు

గ్రామాలలో ముఖ్య బాధ్యులైన అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు గ్రామ కార్యదర్శులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తారని వారికి శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ అంశాల పట్ల అవగాహన కలిగించడం ఎంతో అవసరమని నిర్వాహకులను కొనియాడారు అనంతరం మండల విద్యాశాఖ అధికారి రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పాఠశాల బాలబాలికలకు అత్యంత సురక్షిత ప్రదేశం అని అన్నారు బాలబాలికల పట్ల వారి యొక్క రక్షణ పట్ల పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారని వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు

సీడిపిఓ శారద శాంతి మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా కిషోర్ బాలికలకు పిల్లలకు మంచి స్పర్శ చెడు స్పర్శ లైంగిక వేధింపులు ఫోక్సో చట్టం బాల్యవివాహాల నిర్మూలన బాల కార్మిక వ్యవస్థ నిషేధించడం తదితర అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క సమగ్ర అభివృద్ధికి అడ్డుగోడలా మారతాయని కావున అందరం కలిసి ముదిగొండ మండలాన్ని బాల్య వివాహరహిత మండలంగా మార్చడానికి కృషి చేయాలి అన్నారు ఏమైనా బాలల సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు

అనంతరం సైబర్ క్రైమ్స్ ఏ విధంగా జరుగుతున్నాయి ఆన్లైన్లో ఏ విధంగా సురక్షితంగా ఉండాలి మొబైల్ ఫోను వినియోగించేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఒకవేళ సమస్య ఏదైనా ఉత్పన్నం అయితే తక్షణం ఏ విధంగా స్పందించాలి అలానే బ్యాంక్ ఫ్రాడ్స్ ఈమెయిల్ ఫ్రాడ్ లాటరీ లింక్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెంకీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ బాధ్యులు వెంకీ నాయుడు వివరించారు

ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత, సిడిపిఓ శారద శాంతి, ఎంఈఓ రమణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి, వెంకీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ బాధ్యులు వెంకి నాయుడు, మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల కార్యదర్శులు స్థానిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం, జిఎన్ఎమ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 4 పథకాలను అమలు చేయడానికి నిన్న ఏర్పాటు చేసిన సభ లో బెండలపాడు గ్రామం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడెం రవి పై కాంగ్రెస్ పార్టీ వారు దాడి చేయగా, తన తలకు బలమైన గాయం కాగా ఖమ్మం కార్తీక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు రవి ని చేర్పించారు.ఎమ్మెల్సీ %ు% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, కొడెం రవిని మరియు తన కుటుంబ సభ్యులను హాస్పిటల్ నందు పరామర్శించారు, బిఆర్ఎస్ పార్టీ తరఫున తన పై జరిగిన దాడికి, న్యాయం జరిగేవరకు పోరాడతామని హామీ ఇచ్చినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో నిన్న జరిగిన ప్రభుత్వ సభ నందు, ఇటువంటి దాడి జరగటం చాలా సిగ్గుచేటు, కాంగ్రెస్ గుండాల దుశ్చర్యను బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుంది, ఈ దాడి చేయుటలో ఉన్న ప్రతి ఒక్కరి పై శిక్ష పడేలా మేము చూస్తాం, అలానే కోడెం రవికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది, అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మేడ మోహన్ రావు, తదితర అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి -27:



ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత తో పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జి. మౌనిక తనకు సొంత ఇండ్లు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కొణిజెర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన కుర్రా వీరభద్రం, సర్వేనెంబర్ 298/అ లో ఎకరం భూమి తన భార్య పేరు మీద రికార్డులలో నమోదయిందని, డిసెంబర్ 12, 2016న తన భార్య చనిపోయిందని, ఆ భూమి తన పేరుపై నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆ భూమిని ఇతరుల పేరిట మార్పిడి చేసి పట్టా పుస్తకం జారీ చేశారని, దీనిపై విచారణ జరిపి తప్పుడు పట్టాను రద్దుచేసి తన పేరు మీద పట్టా జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ వెంటనే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన శీలం నరేందర్ రెడ్డి తమ గ్రామంలో గృహ నివాసాల మధ్య మొబైల్ టవర్ ఉందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల పంచాయతీ అధికారికి రాస్తూ ఈ అంశంపై గ్రామసభ నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన షేక్ సాదిక్ పాషా తాను గతంలో ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించానని, తనకు గత డిసెంబర్ నెలలో మంత్రి పర్యటన సందర్భంగా గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అధికారులకు ఆదేశించారని, తనకు ఇప్పటివరకు ఇండ్లు కేటాయించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి -27:



నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ, కుష్టు వ్యాధిగ్రస్తుల చికిత్స అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఫిబ్రవరి 10 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు వేయించాలని అధికారులకు సూచించారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 మంది ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు, 1618 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని, జూనియర్ కళాశాలల్లో గుర్తించిన మొత్తం 2 లక్షల 36 వేల 676 మంది విద్యార్థులు, మొత్తం 3 లక్షల 11 వేల 317 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేయాలని అన్నారు.

జనవరి 30 నాడు గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని, మనకు కుష్టు వ్యాధిగ్రస్తులు తగ్గుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ వ్యాధి వస్తుందని అన్నారు. ఒంటిపై ఎలాంటి మచ్చలు ఉన్న వైద్యులను సంప్రదించాలనే అవగాహన ప్రజలకు కల్పించే దిశగా ఈ గ్రామ సభలు జరపాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, ఎయిడ్స్, లెప్రసీ నియంత్రణ అధికారి, అడిషనల్ డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకట రమణ, డిఇఓ సోమశేఖరశర్మ, డిడబ్ల్యూఓ కె. రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## అరుణ్ ఐస్ క్రీమ్స్ గోవిందపూర్ ఫెసిలిటిలో కొత్త ఉత్పత్తి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ యొక్క ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అయిన అరుణ్ ఐస్ క్రీమ్స్, గోవిందపూర్ ఫెసిలిటిలో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది మరియు ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అదునాతన పరికరాలను కలిగి ఉంది, ఇవి విభిన్న రకాల ఐస్ క్రీమ్ ఉత్పత్తులను అధిక సామర్థ్యం, ఖచ్చితత్వం నాణ్యతతో ఉత్పత్తి చేయడంలో సహాయ పడతాయి. ఈ మైలురాయిని పురస్కరించుకుని, 2025 జనవరి 27న గోవిందపూర్ ఫెసిలిటిలో అరుణ్ ఐస్ క్రీమ్స్ "కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం" ను నిర్వహించింది. 2025 జనవరి 20న ప్రారంభమైన ఈ కార్యక్రమం, పిల్లలకు స్థిరత్వం మరియు ఐస్ క్రీమ్స్ తయారీపై అవగాహన కల్పించడంతోపాటు సంతోషకరమైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. స్థిరత్వం పట్ల తమ నిబద్ధతను కొనసాగిస్తూ, గోవిందపూర్ పరిశ్రమలో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. వీటిలో వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, నీటి శుద్ధి రీసైక్లింగ్ ప్రక్రియలు, అలాగే సౌరశక్తి ఆధారిత శక్తి పరిష్కారాల వినియోగం ఉన్నాయి, ఇవి కార్యకలాపాల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ పద్మశ్రీ శ్రీ ఆర్. జి. చంద్రమోగన్ ఈ మైలురాయి గురించి మాట్లాడుతూ "ఈ ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడం, మా కార్యకలాపాల్లో అధునాతన సాంకేతికత స్థిరత్వం పట్ల మాకు ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గోవిందపూర్ ఫ్యాక్టరీ సౌకర్యం, బాధ్యతాయుతమైన అభివృద్ధి మరియు నాణ్యత హామీ పట్ల మా దృక్పథానికి ఒక సంకేతం." అలాగే "గోవిందపూర్ ఫ్యాక్టరీలో కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ద్వారా, మా విజయగాథను పంచుకోవడంతో పాటు యువత మనసుల్లో విలువైన అనుభవాలను సృష్టించగలిగాము. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్య మరియు వినోదాన్ని కలిపి, పిల్లలను స్థిరత్వం మరియు ఐస్‌క్రీమ్ తయారీ ప్రపంచం గురించి ప్రేరేపించేందుకు మేము ఎదురు చూస్తున్నాం." అన్నారు. అరుణ్ ఐస్ క్రీమ్స్, పర్యావరణ హితమైన పద్ధతులను పాటిస్తూ అధిక నాణ్యత గల ఉత్పత్తులను అందించడంపై దృష్టి సారించి, ఐస్ క్రీమ్ పరిశ్రమలో విశ్వసనీయమైన బ్రాండ్‌గా తన స్థానాన్ని మరింత బలపరుస్తుంది.

## మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ రావడం మాదిగ లకు దక్కిన గౌరవం

**మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు ఎంఎస్పి ,ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ ఆధ్వర్యంలో గౌరవ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశం ఉద్దేశించి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు భద్రాచలం మండలం ఇంచార్జ్ అలవాల రాజా మాదిగ పెరియార్ పాల్గొని మాట్లాడుతూ 30 ఏళ్ళ ఆత్మగౌరవ పోరాట యోధులు గౌరవ మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ సమాజానికి దక్కిన గౌరవం అని అన్నారు. గౌరవ మందకృష్ణ మాదిగ పేదల సంక్షేమం కోసం చేస్తున్న పోరాటం ఈరోజు పద్మశ్రీ తో సత్కరించడం సంతోషకరమని అన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమానికి భద్రాచలం నుండి ఇంటికొక వ్యక్తి సంకకు డప్పుతో మహా ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎస్పి, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ, భద్రాచలం మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ ఉంగుటూరు వీర రాఘవులు మాదిగ, మంద నరేష్ మాదిగ, గోడెటి వెంకన్న మాదిగ, శెట్టి బాలాజీ, తోకల సాయి మాదిగ, నగేష్, నరం దాస్ శివకృష్ణ, నవీన్, ఎంఎంఎస్ జిల్లా నాయకులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, గద్దల కృష్ణవేణి, తోకల సమత, కోటా ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పాయింట్ లేక కవరేజీకి ఇబ్బందులు

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి ఆలయంలో జరిగే పెద్ద ఉత్సవం విశ్వరూప సేవను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా టీవీ లు పేపర్లు ద్వారా చూడటానికి ఆసక్తి చూపుతారు. ఆలయానికి రాని వారు టీవీ ల ద్వారా పేపర్ల ద్వారా చూసి స్వామి వారిని దర్శించుకుంటారు.కానీ నిన్న జరిగిన విశ్వరూప సేవలో మీడియా పాయింట్ ఏర్పాటు చేయకపోవడంతో మీడియా కవరేజ్‌కి వచ్చిన జర్నలిస్టులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. భక్తులంతా కిక్కిరిసి పోయి ఉండటంతో కవరేజికి ఇబ్బందులు తప్పలేదు. ప్రతి ఏడాది విశ్వరూప సేవ రోజు ఆలయ అధికారులు మధ్యలో మీడియా పాయింట్ ఏర్పాటు చేసేవారు. ఈసారి మీడియా పాయింట్ ఏర్పాటు చేయలేదు దీంతో వీడియోలు, ఫోటోలు తీయడం కష్టంగా మారింది. భద్రాద్రి ఆలయంలో రానురాను మీడియాకు ఉత్సవాల కవరేజ్‌కి అనుమతించే పరిస్థితి కనిపించడం లేదు. ఆలయంలో జరిగే ఉత్సవాలు ఆలయానికే పరిమితి కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు తెలిస్తే నే భద్రాద్రి లో జరిగే ఉత్సవాకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారు.కానీ మీడియా కవరేజీకి ఇబ్బందులు కలిగిస్తే ఆలయంలో జరిగే పూజలు భక్తుల్లోనికి వెళ్లకుండా ఆలయానికే పరిమితమవుతున్నాయి.

## పదోన్నతి అర్హత పరీక్షను పరిశీలించిన సిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హెడ్ కానిస్టేబుళ్లకు ఏ. ఎస్. ఐగా పదోన్నతికై మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అర్హత పరీక్షను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం పరిశీలించారు. భద్రాద్రి, కాళేశ్వరం జోన్ల పరిధిలో వివిధ పోలీస్ స్టేషనలలో విధులు నిర్వహిస్తున్న 108 సివిల్ హెడ్ కానిస్టేబుల్లకు అందజేసే ఏ. ఎస్. ఐ పదోన్నతికై సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో అర్హత పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరీక్షలో అర్హత సాధించిన హెడ్ కానిస్టేబుల్ కు ఖాళీలను ఏ. ఎస్ ఐ గా పదోన్నతి కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ ఈ సందర్భంగా శిక్షణార్థుల సౌకర్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ భోధన బోర్డు లను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాల్గవ పటాలం కామాండెంట్ రాంప్రకాష్, అదనపు డీసీపీ రవి, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్,కిషన్ పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో గ్రామ విద్య పర్యవేక్షణ కమిటీ సమావేశం..



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుండి పది తరగతులు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు రామకృష్ణపురం ప్రాథమిక పాఠశాలలో విద్య పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్టు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మరియు కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు.

ఈ సమావేశంలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను మరియు పాఠశాల హాజరు శాతాన్ని తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించి మార్గదర్శకమైనటువంటి సూచనలు ఇస్తారని బెక్కంటి తెలిపారు.

కాబట్టి 6 తరగతి నుండి 10 తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులందరూ విధిగా రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాల లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మార్చి 21 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి విద్యార్థుల సంసిద్ధత కార్యక్రమాలు మరియు పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన పలు అంశాలపై ఈ సమావేశంలో రసవత్తమైన చర్చ నిర్వహించి మార్గదర్శకమైన సూచనలను చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశానికి పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలియజేశారు.

లీగల్ న్యూస్ ఆన్ భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

చెల్లని చెక్కు కేసులో జైలు శిక్ష విధించిన భద్రాచలం జ్యుడీషియల్ కోర్ట్ కేసు పూర్వపరాలు పరిశీలించిన విక్టిమ్ లేదా కంప్లైంట్ షేక్ నజీమ్ మునిసా బేగం %ఎ/శీ% లేట్ ముస్తక్ అహ్మద్ %=/శీ% జగదీష్ కాలనీ, భద్రాచలం,వద్దనుండి తన్నీరు లక్ష్మి%ఎ/శీ% వెంకటేశ్వర్లు %=/శీ% మేడ్వాయి, ఎటపాక మండలం, సొంత ఖర్చుల నిమిత్తం చెక్కును హామీగా ఉంచి డబ్బు తీసుకోవడం జరిగినది నిర్ణీత గడువులో డబ్బు చెల్లించకపోగా సదరు మజీమున్నస బేగం చెక్కును బ్యాంకులో వేయగా అది చె ల్లని చెక్కుగా బ్యాంక్ వారు పరిగణించారు, తదుపరి బాధితురాలు లాయర్ పాపినేని రామంస ద్వారా కోర్టు నందు చెక్కు కేసు వేయగా సీసీ నెంబర్ 271 /2017 గా కేసు నమోదు అయినది, ఆ కేసు తీర్పు ఈరోజు వి,శివ నాయక్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ వెలువరించారు, తన్నీరు లక్ష్మికి ఆరు నెలలు జైలు శిక్ష మూడు లక్షల రూపాయలు నష్టపరిహారం కోర్టు తీర్పు ఇచ్చింది, ఈ నష్టపరిహారాన్ని కోర్టు ఇచ్చిన గడువులోగా కట్టలేని ఎడల మరొక ఆరు నెలలు శిక్షగా పరిగణించబడుతుంది.

ఇట్లు,
జ్యూడిషల్ మేజిస్ట్రేట్ కోర్ట్,
భద్రాచలం.

## మన జాతి కార్మికుల షాపులు ప్రచారా భాగంగా నిర్వహించిన ఎంఆర్పిఎస్ నాయకులు





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ..

భద్రాచలం పరిధిలోని యుబి రోడ్ పాత మార్కెట్ రోడ్లో గల చెప్పులు కుట్టుకుంటున్న కార్మికులను ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కొరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భద్రాచలం ఎమ్మార్పీఎస్ కమిటీ ప్రచార నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలను కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పడం ఖాయం ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో మాదిగ మాది ఉపకులాల ప్రజలు వేల గొంతుల లక్ష డప్పుల నినాదాలతో ,మహా ప్రదర్శన విజయవంతీలను కోరుతూ గ్రామ గ్రామాలలో బహిరంగ ప్రచారం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షురాలు గుండే సుహాసిని మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్యావని, మాదిగ %మీర్రా% జిల్లా అధికారా ప్రతినిధి తెల్లం సమ్మక్క, భద్రాచలం ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షుడు కారుమంచి సతీష్, ఉపాధ్యక్షురాలు తిప్పానపల్లి సమతా, సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు, కనుకు శ్రీనివాస్, మిరియాల రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.